షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 253 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 25 జులై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 253 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 25 july 2024 PAGES : 8 PRICE : 5/-




# ఆలోచన లేకుండా చట్టాన్ని తీసుకొచ్చారు

- ల్యాండ్ టైటలింగ్ బిల్లుపై చంద్రబాబు ఫైర్
- రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగి పోయాయి
- ఈ ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి
- ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది
- ప్రభుత్వం ఒప్పుకుంటే మరలా ప్రైవేటు భూమిగా మార్చేస్తారని

**అమరావతి**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసనసభలో ఏపీ ల్యాండ్ టైటలింగ్ రిపీల్ బిల్లు 2024ను మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో ప్రవేశపెట్టగా... సభ ఆమోదం తెలిపింది. అంతకుముందు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు కోసం రెవెన్యూ మంత్రి బిల్లును ప్రవేశపెట్టారన్నారు. ఆలోచన లేకుండా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. న్యాయవాదులు కూడా దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగి పోయాయన్నారు. ఈ ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది అని.. ప్రభుత్వం ఒప్పుకుంటే మరలా ప్రైవేటు భూమిగా మార్చేస్తారని తెలిపారు. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయిందని విమర్శించారు. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోందన్నారు. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తామని.. రాజముద్ర వేస్తామని.. సీఎం బొమ్మవేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారని సీఎం వెల్లడించారు. భూసర్వే ద్వారా వివాదాలు పెరిగాయని... అందుకే హోల్డ్ చేసినట్లు వెల్లడించారు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉందన్నారు. ఎంతమంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారని ప్రశ్నించారు. సాక్షిలో పనిచేసే వారినందరిని ప్రభుత్వంలో పెట్టారని విమర్శించారు. వారి గుమస్తాలను పెడితే మన జాతకాలు వాళ్లు రాస్తారన్నారు. ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది - మిగతా3లో

# ఏపీ.. మరో మణిపూర్

- అరాచక, ఆటవిక పాలన
- యథేచ్ఛగా హత్యలు, అత్యాచారాలు, దాడులు, ఆస్తుల విధ్వంసాలు
- రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- డిల్లీ వైఎస్సార్సీపీ ధర్నా లో మాజీ సీఎం జగన్
- ధర్నాకు పలు రాజకీయ పార్టీల మద్దతు



**న్యూఢిల్లీ**

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రరాష్ట్రంలో ఇప్పుడు భారత రాజ్యాంగం కాకుండా, రెడ్‌బుక్ రాజ్యాంగం పనిచేస్తోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వ నేతృత్వంలో గత 45రోజులుగా కొనసాగుతున్న ఆటవిక పాలనకు, ఆరాచకాలకు నిరసనగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వైయస్ఆర్ సీపీ బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరై రాష్ట్రంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులపై జరిగిన దాడులు, దమనకాండలకు సంబంధించిన ఫొటో గ్యాలరీని ప్రారంభించిన అనంతరం జగన్ నేషనల్ మీడియాతో మాట్లాడారు... వైయస్ఆర్ సీపీని అణగదొక్కడమే లక్ష్యంగా యథేచ్ఛగా హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసాలు, అత్యాచారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడంతో పాటు, చట్టం ముందు అందరూ సమానులే అన్న స్ఫూర్తికి కూడా విఘాతం కలుగుతున్న నేపథ్యంలో ఇక్కడ మీడియా ముందుకు రావాల్సి వచ్చింది. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత, గత 45 రోజులుగా అరాచక, ఆటవిక పాలన కొనసాగుతోంది. అంతులేని దారుణాలు జరుగుతున్నాయి. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. యథేచ్ఛగా హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసం. వైయస్ఆర్ సీపీని అణగదొక్కడమే ప్రభుత్వ లక్ష్యం అయింది. అందుకే హత్యలు, దాడులు, అకృత్యాలను ప్రభుత్వం దగ్గరుండి - మిగతా3లో

# మంత్రి ఆదేశాలు బేఖాతర్

– కడప ఆర్టీసీ ఈడీపై బదిలీ వేటు

**కడప**

ఉద్యోగుల సమస్య పరిష్కారంపై రవాణాశాఖ మంత్రి ఆదేశాలను ఖాతరు చేయని ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారిపై బదిలీ వేటు పడింది. సమస్య పరిష్కార విషయమై కడప జోన్ ఈడీ గిడుగు వెంకటేశ్వరరావుకు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మూడుసార్లు ఫోన్ చేశారు. ఈడీ లెక్కచేయకపోవడంతో ఆయన తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విజయవాడ లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో ఈడీపై బదిలీ వేటు వేస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

# బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు

మహిళా సర్పంచ్‌ను వేధించిన ఘటనపై విచారణకు పవన్ ఆదేశం..

వైసీపీ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం



**అమరావతి**

నెల్లూరు జిల్లా ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి సంతకాన్ని ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులు స్వాహా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా సర్పంచ్?ను కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అతని అనుచరులు తన సంతకాలు ఫోర్జరీ చేసి దూషించారంటూ మహిళా సర్పంచ్ లక్ష్మి.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో అసెంబ్లీ వద్దకు వెళ్లి డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులను నామ మాత్రం చేసిన వైసీపీ పాలకులు, వారి అనుచరులు - మిగతా3లో

# ప్రతిపక్ష నేత హొదా కోసం ఆదేశాలివ్వండి

- పేదల తరపున అసెంబ్లీలో గొంతెత్తకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం
- హైకోర్టులో వైయస్ జగన్ పిటిషన్



**అమరావతి**

చట్ట ప్రకారం శాసనసభలో తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చేలా శాసనసభ కార్యదర్శి, స్పీకర్ కార్యదర్శిని ఆదేశించాలని కోరుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షనేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై స్పీకర్ - మిగతా3లో

# ఏపీ.. మరో మణిపూర్





-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సహిస్తోంది.

కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 45 రోజుల్లోనే 30 మందికి పైగా హత్యలు జరిగాయి. 300 మందిపై హత్యాయత్నాలు జరిగాయి. 560 చోట్లకు పైగా ప్రైవేటు ఆస్తులు, 490 చోట్లకు పైగా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. యథేచ్ఛగా 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయి. ప్రైవేటు ఆస్తులను కూడా యథేచ్ఛగా ధ్వంసం చేశారు. చివరకు రైతులు పండించే తోటలు కూడా విధ్వంసం చేస్తున్నారు.

చంద్రబాబు కుమారుడైనా నారా లోకేష్ ఒక మంత్రిగా ఉండి.. రెడ్‌బుక్ పేరిట రాష్ట్రంలో హోర్డింగ్‌లు పెట్టాడు. ఎవరెవరి మీద దాడుల చేయాలి. ఎవరిని ఎలా వేధించాలో అన్ని వివరాలు అందులో రాసినట్టు లోకేష్ స్వయంగా ప్రకటించారు. అంతే కాకుండా.. రాష్ట్ర పోలీసులకు కూడా స్పష్టంగా ఆదేశాలు జారీ చేశాడు. తమ పార్టీ వాళ్లు దాడులు, ఆస్తుల విధ్వంసం చేసినా.. ఏ చర్యా తీసుకోవద్దని నిర్దేశించాడు. ఆ రెడ్‌బుక్‌ను రాష్ట్రంలో అంతటా హోర్డింగ్‌ల ద్వారా ప్రదర్శించడమే కాకుండా, దాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లాడు. ఆ విధంగా రాష్ట్రంలో ఇప్పుడు అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం కాకుండా, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం పనిచేస్తోంది.

గతంలో వైయస్ఆర్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు,



ఇలాంటివేమీ చేయలేదు. హత్యలు చేయలేదు. దాడులు చేయలేదు. ఆస్తుల విధ్వంసం చేయలేదు. ఇళ్లలోకి చొరబడి ఎవరినీ వేధించలేదు. వారిపై దాడి చేయలేదు. ఎక్కడా పౌరుల హక్కులకు భంగం కలిగించలేదు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, విధ్వంసాన్ని ప్రశ్నించకపోతే, వాటన్నింటినీ వెంటనే ఆపలేకపోతే.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేం. రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసం, చీనీ తోటల ధ్వంసం.. వీటన్నింటిపై ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేశాము. వీడియోలు కూడా ప్రదర్శిస్తున్నాం. దయచేసి, ఒక్కసారి ఈ ఫొటోలు, వీడియోలు చూడండి. రాష్ట్రంలో దారుణస్థితిని అర్థం చేసుకోండి. మా పార్టీ ప్రజా ప్రతినిధులు.. చివరకు ఒక ఎంపీ కూడా తన నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి. మా పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డిపై పట్టపగలే రాళ్లదాడి జరిగింది. ఆయన వాహనాలు ధ్వంసం చేశారు. ఇన్ని జరుగుతున్నా, పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. ఆ విధంగా రాజ్యాంగ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేశారు. అంత కంటే దారుణం ఏమిటంటే.. మా రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న వారి నుంచి కాపాడకపోగా.. వారిపై కేసులు నమోదు చేయకపోగా.. తిరిగి బాధితులపైనే కేసులు నమోదు చేస్తున్నారు. ఇంత కంటే దారుణం ఇంకా ఎక్కడైనా ఉంటుందా? దయచేసి, నేషనల్ మీడియా ప్రతినిధులంతా ధర్నా వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫొటోలు, వీడియోలు చూడండి. ఇలాంటి ఘటనలో ప్రజాస్వామ్య వ్యవస్థలో కొనసాగడం సబబేనా? అన్నది ఆలోచించండి. ఇక్కడ మా నిరసన కార్యక్రమానికి మీరు అండగా నిలవమని కోరుతున్నాను. లేకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేము. అందుకే మరోసారి నేషనల్ మీడియాను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఇక్కడి ఫొటోలు, వీడియోలు చూడండి. ఇలాంటివి ప్రజాస్వామ్య వ్యవస్థలో కొనసాగడం సబబేనా? అన్నది ఆలోచించండి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి, మీ ఇంట్లోకి చొరబడి, మీపై దాడి చేస్తే ఎలా ఉంటుంది? దాన్ని మీరెలా ఎదుర్కొంటారు? దానిపై మీరెలా స్పందిస్తారు?. కాబట్టి, దయచేసి ఇక్కడి గ్యాలరీలో ఫొటోలు, వీడియోలు చూడండి. రాష్ట్రంలో దారుణ పరిస్థితి గురించి తెలుసుకోండి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో అండగా నిలవండి అని వైయస్ జగన్ కోరారు.

# బడ్జెట్ పై నోరెత్తని వైసీపీ


**విజయవాడ :** కేంద్ర బడ్జెట్ లో ఏపీకి సముచిత స్థానం దక్కింది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం పెద్దపీట వేసింది. ఏకంగా 15 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం సాయం చేస్తామని ప్రకటించింది. వెనుకబడిన జిల్లాలకు నిధులు సమకూర్చుతామని కూడా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి బడ్జెట్లో పెద్దపీట వేశారు. తోటి తెలుగు రాష్ట్రం తెలంగాణకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. దీంతో అక్కడి అధికారపక్షం, విపక్షం కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతున్నాయి. దాయాది రాష్ట్రానికి బడ్జెట్లో కేటాయింపులపై ఆహ్వానిస్తున్నాయి. కానీ ఏపీలో మాత్రం విపక్షంగా ఉన్న వైసిపి ఇంతవరకు స్పందించలేదు.వైసిపి స్పందించడానికి రెండు రకాల ఇబ్బందులు ఉన్నాయి. కేంద్ర బడ్జెట్ పై ప్రతికూల వ్యాఖ్యలు చేస్తే.. కేంద్ర ప్రభుత్వానికి ఆగ్రహం రావడం ఖాయం. అసలే ఘోర పరాజయంతో వైసీపీ పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. కచ్చితంగా కేసులు చుట్టుముడతాయి. పాత కేసులు తెరపైకి వస్తాయి. ఇటువంటి సమయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. ఏమాత్రం ప్రతికూల వ్యాఖ్యలు చేసినా జగన్ ఇబ్బందికర పరిణామాలు ఎదుర్కొంటారు. ఇది ఆయనకు తెలియంది కాదు. అందుకే కేంద్ర బడ్జెట్ పై జగన్ నోరు తెరవ లేకపోయారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఉన్నారు. రేపు జంతర్ మంతర్ వద్ద ఏపీలో శాంతిభద్రతలు క్షీణించడం పై ఆందోళన చేయనున్నారు. కానీ అదే టిడిపి భాగస్వామ్యంగా కేంద్రంలో నడుస్తున్న.. ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఎటువంటి వ్యాఖ్యలు చేయకపోవడం విశేషం.ఏపీకి గతంలో ఎన్నడూ లేనంతగా కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఏకంగా 15 వేల కోట్ల రూపాయలు



కేటాయించింది. పోలవరం నిర్మాణానికి సైతం చివరి వరకు సాయం చేస్తామని ప్రకటించింది. వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయిస్తామని చెప్పింది. పూర్వోదయ ప్రాజెక్టు కింద కీలక నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని చెప్పుకొచ్చింది. దీనిని వైసీపీ ఆహ్వానిస్తే.. తన వైఫల్యాన్ని తానే ఒప్పుకున్నట్టే. పైగా చంద్రబాబు సర్కార్ కు మెచ్చుకున్నట్టే. అందుకే జగన్ మౌనంగా ఉన్నారు. వైసీపీ నేతలు సైతం బడ్జెట్ పై స్పందించడం లేదుఐదు సంవత్సరాలుగా కేంద్రం బడ్జెట్లను ప్రవేశపెట్టింది. కానీ ఎన్నడూ ఏపీకి ఆశాజనకంగా కేటాయింపులు చేయలేదు. విభజన హామీలకు పరిష్కారం దొరకలేదు. అమరావతి రాజధాని అంశం తేలలేదు. మూడు రాజధానుల అంశం పట్టాలెక్కలేదు. ఎంతవరకు వార్షిక రుణ పరిమితి పెంపు వరకే మినహాయింపులు దక్కేవి. అంతకుమించి జగన్ సర్కార్ సాధించిన విజయాలు లేవు. ఇటువంటి సమయంలో కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులపై మాట్లాడితే.. టిడిపి కూటమి క్యాష్ చేసుకుంటుంది. అందుకే జగన్ మౌనంగా ఉన్నారు. బడ్జెట్ పై మాట్లాడలేకపోతున్నారు. ఒక్క మాటంటే ఒక్క మాట అనలేకపోతున్నారు.

# 20 ఏళ్ల తర్వాత ఏపీకి మంచి బడ్జెట్

**విజయవాడ :** కేంద్ర బడ్జెట్ ప్రకటన తర్వాత దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ , బీహార్ గురించి చర్చ జరుగుతోంది. ఈ రెండు రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించారని అంటున్నారు. బీహార్ గురించి పక్కన పెడితే ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకమే. ఎన్నో సమస్యల్లో ఉన్న రాష్ట్రానికి ఊపిరి పోసేలా నిధుల కేటాయింపు ఉంది. గత ఐరవై ఏళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ అనే పదం కేంద్ర బడ్జెట్‌లో వినిపించేది కాదు. చివరికి రాష్ట్ర విభజన తర్వాత కూడా. ఎందుకిలా అంటే.. అది రాష్ట్రాల బడ్జెట్ కాదని.. కేంద్ర బడ్జెట్ అని.. వాదించేవారు. అయితే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేకమైన కేటాయింపులు చేసేవారు. ఆ జాబితాలో ఎప్పుడూ లేదు. ఇప్పుడు ఎన్నికలు లేకపోయినా ఆంధ్రప్రదేశ్ పేరు మార్మోగిపోయింది. ఎప్పుడో వాజ్ పేయి హయాంలో చంద్రబాబు ఢిల్లీలో చక్రం తిప్పినప్పుడు ఏపీకి కేంద్ర నిధులు ఎక్కువగా వచ్చేవి. మళ్లీ ఇప్పుడే సాధ్యమయ్యాయి. కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ పదవుల్ని త్యాగం చేసి అయినా సరే మంచి ప్యాకేజీని రాష్ట్రం కోసం సాధించగలిగిందని అనుకోవచ్చు. దాదాపుగా ఊపిరి పోయిన అమరావతికి కేంద్రం నిధుల ఆక్సీజన్ ఇచ్చింది. అమరావతికి మళ్లీ ఎదగడానికి కేంద్రం నిధులు ప్రకటించింది. ఏకంగా పదిహేను వేల కోట్ల రూపాయలు సమకూరుస్తామని ప్రకటించిది. అయితే కేంద్ర నగదు బదిలీ చేయదని.. అప్పు ఇస్తుందని కొంత మంది వాదిస్తున్నారు. అది గ్రాంట్ అయినా.. అప్పు అయినా.. నేరుగా అలోకేట్ చేసినా.. సరే అమరావతికి పదిహేను వేల కోట్ల అందబోతున్నాయి. ఏ రూపంలో ఇచ్చినా కేంద్రమే అత్యధికంగా తిరిగి చెల్లిస్తుంది.



విభజన చట్టంలో భాగంగా సాయం చేస్తున్నామని నిర్మలా సీతారామన్ చాలా స్పష్టంగా చెప్పారు. అమరావతికి ఎప్పుడో పునాదులు పడ్డాయి. కాబట్టి అక్కడ్నుంచి నిర్మించడమే మిగిలింది. నిధుల సమస్య ఉండదు. ఇక అమరావతి పరుగులు పెట్టనుంది. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు. నిధులన్నీ పూర్తిగా నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు. అయితే కొన్ని విషయాల్లో కేంద్రం సహకారం అవసరం. బడ్జెట్‌లో చెప్పిన దాని ప్రకారం పోలవరం వల్ల దేశానికి ఆహార భద్రత పోలవరం ప్రాజెక్టు వల్ల వస్తుంది. ఈ విషయంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించబోతోంది. ఐదేళ్లుగా నిర్మాణం ఆగిపోవడం వల్ల పోలవరం ప్రాజెక్టుకు అనేక సమస్యలు వచ్చాయి. వాటన్నింటినీ క్లియర్ చేసి.. వరద తగ్గగానే నిర్మాణాలు ప్రారంభించేందుకు చంద్రబాబు సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసుకునే చాన్స్ ఉంది. హైదరాబాద్ – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ రెండు కారిడార్లలో పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పిస్తే పారిశ్రామికంగా ఏపీ తిరుగులేని విధంగా ఎదిగే అవకాశం ఉంటుంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎలా చూసినా.. గత ఇరవై ఏళ్ల కాలంలో బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అనే ప్రస్తావనే వినిపించేది కాదు.కానీ ఈ సారి మారుమోగిపోయింది. ఇది

## ఆలోచన లేకుండా చట్టాన్ని తీసుకొచ్చారు

-మొదటిపేజీ తరువాయి

ల్యాండ్ ట్రిబ్యూనల్‌కు వెళ్లిపోతుండ్నారు. తద్వారా ప్రైవేటు ఆస్తులు లాగేయాలని చూశారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్దంగా ఉందన్నారు. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఈ చట్టానికి సంబందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారని తెలిపారు. తాము వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నామని అన్నారు. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే రెండేళ్ల గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారన్నారు. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళంపాడాలి అని కొరుతున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**మంత్రి అనగాని ఆనందం...**

చట్ట వ్యతిరేకం అయిన నల్ల చట్టాన్ని రద్దుకు సభ అంగీకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ ప్రచార ఆర్భాటం, అధికార మదంతో ఈ చట్టాన్ని తెచ్చారని మండిపడ్డారు. అనంతరం ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ రిపీల్ బిల్లు 2024ను ఏపీ శాసనసభ ఆమోదించింది.

## ప్రతిపక్ష నేత హోదా కోసం ఆదేశాలివ్వండి



-మొదటిపేజీ తరువాయి

అయ్యన్నపాత్రుడు, శాసన సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌లను ప్రతివాదులుగా పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేత హోదానిచ్చే విషయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మౌనం పాటిస్తున్నారని వైయస్ జగన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే, మంత్రి పయ్యావుల కూడా ఈ విషయంలో ముందుగానే స్పందించారని.. దీనిని బట్టి ప్రతిపక్ష నేత హోదా విషయంలో వారు ముందుగానే ఓ నిర్ణయానికి వచ్చినట్లు అర్థమవుతోంద న్నారు. శాసనసభలో ప్రతిపక్షం, ప్రతిపక్ష నేత ఉండటం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరి సమస్యలను లేవనెత్తేందుకు, రాష్ట్రంలో న్యాయ పాలన సక్రమంగా సాగేలా చూసేందుకు తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాల్సిన అవసరముందని జగన్ తన వ్యాజ్యంలో వివరించారు. విస్తృతాధికారంతో అధికారాన్ని చెలాయిస్తామంటే కుదరదని, రాజ్యాంగ సిద్ధాంతాల ప్రకారం దానిని నియంత్రించే పరిస్థితి తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా వెళ్లడానికి వీల్లేదు..

'ప్రస్తుతం శాసనసభలో మాది మాత్రమే ఏకైక ప్రతిపక్ష గొంతుక అన్నది కాదనలేని సత్యం. ప్రజా సమస్యలను లేవనెత్తి వాటిపై మాట్లాడే హక్కు నాకుంది. అయితే, ఈ హక్కును మా పార్టీకి వచ్చిన సీట్ల గణాంకాల ఆధారంగా కాలరాయడానికి వీల్లేదు. సంప్రదాయాలతో పేరుతో చట్ట విరుద్ధంగా వెళ్లడానికి ఎంతమాత్రం వీల్లేదు' అని జగన్ తన వ్యాజ్యంలో తెలిపారు. కనీస సీట్లు రాకపోయినా.. అసెంబ్లీలోని మొత్తం సీట్లలో 10 శాతం సీట్లను సాధించకపోయినా కూడా పార్టీలు ప్రధాన ప్రతిపక్ష హోదా పొందిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అలాగే, ఆయా పార్టీ నేత ప్రధాన ప్రతిపక్ష నేతగా నియమితులైన సందర్భాలున్నాయి. 1994లో మొత్తం 294 సీట్లలో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లే గెలుచుకున్నప్పటికీ, ఆ పార్టీ నేత పి.జనార్థన్‌రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా దక్కింది. అలాగే, 2015లో ఢిల్లీలో బీజేపీకి 3 సీట్లే వచ్చినప్పటికీ ఆ పార్టీకి ప్రతిపక్ష పార్టీ హోదానిచ్చారు. రాజ్యాంగంలో ఎక్కడా కూడా ప్రతిపక్ష హోదా రావాలంటే నిర్దిష్టంగా ఇంత శాతం మేర సీట్లు గెలుపొంది ఉండాలని లేదు. అలాగే, కనీస సీట్ల ఆధారంగా ప్రతిపక్ష పార్టీ హోదానివ్వడమన్నది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంప్రదాయంగా లేదు'.. అని వైయస్ జగన్ తన పిటిషన్‌లో వివరించారు.

పేదల తరఫున గొంతెత్తకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం.. శాసనసభలో నాకు ప్రతిపక్ష నేత హోదానివ్వాల్సిన అవసరం గురించి నేను గతనెల 24న స్పీకర్‌కు అన్ని వివరాలతో లేఖ రాశాను. నిజానికి.. ఆయన మొదటినుంచీ నాపట్ల వ్యతిరేక వైఖరితో ఉన్నారు. నేను ఎన్నికల్లో ఓడిపోయానే తప్ప చనిపోలేదని ఒకసారి.. నేను చచ్చేవరకు కొట్టాలని మరోసారి ఆయనన్నారు. పయ్యావుల కేశవ్ కూడా.. నాకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వరాదని నిర్ణయించినట్లు మీడియాకు చెప్పారు. శాసనసభలో పేదల తరఫున ఎవరూ మాట్లాడకూడదన్నదే అధికార పార్టీ ప్రధాన ఉద్దేశం. వీరి వైఖరే నేను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేయడానికి కారణమైంది. అలాగే, అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నాకు అర్థమైంది. నిజానికి.. ఆంధ్రప్రదేశ్ పేమెంట్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్‌క్వాలిఫికేషన్స్ చట్టం ప్రకారం నన్ను ప్రతిపక్ష నేతగా నియమించాల్సి ఉంది. అయితే, రాజకీయ కారణాలతో ఆ పనిచేయడంలేదు. అందువల్ల ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నాకు ప్రతిపక్ష నేత హోదానిచ్చేలా ఆదేశాలివ్వండి.. లేని పక్షంలో మీరే ఆ హోదాను ఇస్తూ ఆదేశాలు జారీచేయండి'.. అని వైయస్ జగన్ తన పిటిషన్‌లో కోరారు.

## బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు



-మొదటిపేజీ తరువాయి

పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. ఎన్డీయే పాలనలో కచ్చితంగా పంచాయతీలను బలోపేతం చేస్తామని అన్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకులు మహిళా సర్పంచ్‌ను బెదిరించి, కుల దూషణ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ బూదూరు లక్ష్మి తనకు ఫిర్యాదు చేసినట్లు పవన్ చెప్పారు. ఆమె సంతకం ఫోర్జరీ చేసి కోట్ల రూపాయలు స్వాహా చేసిన ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**మహిళా సర్పంచ్ ఆవేదన చూశా..**

సర్పంచ్ లక్ష్మి ఐదేళ్ల పాలనలో ఎన్నో ఇబ్బందులు, అవమానాలు పడిన విషయం ఆమె మాటల్లో తెలుస్తోందని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఆమెను మాజీ మంత్రితో కుమ్మక్కై వైకాపా నాయకులు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కులదూషణ చేసి వేధింపులకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. ఊరి నుంచి వెళ్లిపోవాలని బాధితురాలని బెదిరించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్జరీ సంతకాలు చేసి నిధులు స్వాహా చేశారని, దీనిపై వెంటనే పూర్తి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి తగిన న్యాయం చేస్తామని మహిళా సర్పంచ్‌కు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

## గిరిజన సర్పంచ్ గోడు పై స్పందించిన పవన్ కళ్యాణ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 24)
డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపుతో అసెంబ్లీకి వెళ్లి ఆయనను ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి కలిసారు. మూడేళ్లుగా వైసీపీ నాయకులతో పాటు పంచాయతీ కార్యదర్శి తనను వేధించి, బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారని మహిళా సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవడంతో పాటు వేధింపులకు గురైన తనకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. గిరిజన మహిళా ప్రజా ప్రతినిధి లక్ష్మికి అండగా ఉంటామని, వైసీపీ నేతలతో పాటు అధికారులపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు.

## ఇక్కడ టీడీపీ.. అక్కడ వైసీపీ..!

ఢిల్లీలో ప్రత్యక్షమైన సింగరాయకొండ వైసీపీ కోవర్టులు
ఆశ్చర్యపోతున్న ఆ పార్టీ నిజమైన కార్యకర్తలు
దేశం పార్టీకి ఇక్కడ సహకరించి... వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేయించి...
ఢిల్లీ ధర్నాలో పాల్గొంటారా?
మాజీ సీఎం వైయస్ జగన్ ఈ విషయాన్ని గ్రహించారో లేదో ?
పార్టీ బాగు కోసం కోవర్టులను తప్పించాలంటున్న వైసీపీ
కరుడుగట్టిన కార్యకర్తలు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 24)
ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండల పరిధిలోని పలు గ్రామ పంచాయితీ పరిధిలో ఉంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గడచిన శాసనసభ ఎన్నికల్లో ఆకాశం తాకినంత వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేయించి రెండు పక్కల పచ్చ నోట్ల కాగితాల కట్టలు అందిన కాడికి దోచుకొని తెలుగుదేశం పార్టీకి పూర్తిస్థాయిలో వారి వారి రాజకీయ పలుకుబడితో ఆ పార్టీకి ఓట్లు వేయించి నమ్ముకున్న పార్టీకి నట్టేట ముంచిన విషయం కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదే పార్టీలో కొనసాగుతూ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అందిన కాడికి దోచుకుని శవ, రాజకీయాలు చేస్తూ పార్టీని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారు పలువురు వైసీపీ నేతలు గ్రామపంచాయతీ పరిధిలో ఉండే నాయకులకు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారికి పెత్తనం ఇవ్వకుండా ఆ స్థానంలో మరొకరు పెత్తనం చెలాయించే విధంగా వారి హవా కొనసాగించారు. ఇక అక్కడ పార్టీ ఏ విధంగా బాగుపడుతుంది. ఎవరు ఆ పార్టీకి సహకరిస్తారు. ఇల్లు కట్టేటప్పుడు పునాది స్ట్రాంగ్‌గా లేకపోతే గోడలు నిలుస్తాయా అదే తరహాలో వైసీపీ పార్టీ కూడా అదే తరహాలో వైసీపీ పార్టీ కూడా ఇక్కడ తయారైంది. పార్టీ జెండా తప్పు కాదు అసలు సిసలైన వైసిపి కార్యకర్తలు కోవర్టు రాజకీయం నడిపే వారి మాటలు విని పూర్తిగా నమ్మి మునిగిపోయారు. దీనికి తోడు మరొక విషయం పెండ్లి బంతిలో కూర్చుంటే వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా మనకి కడుపు నిండా (తరువాయి 4లో...)

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్



ఆటోలో మర్చిపోయిన సూట్ కేసు పోలీసులకు అప్పగింత
సుమారు 7 సవర్ల గల హారం, నెక్లెస్, బంగారు ఆభరణాలు, విలువైన దుస్తులు ఉన్నట్లు గుర్తింపు
ఆటో డ్రైవర్‌ను సన్మానించిన ఎస్పీ దామోదర్




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 24)
ఆటోలో మర్చిపోయిన సూట్ కేసును పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు శివ ప్రసాద్ అనే ఆటో డ్రైవర్. వివరాల్లోకి వెళితే మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లికి చెందిన నూతలపాడు శివ ప్రసాద్ ఏపి 27 టీఎక్స్ 0670 నెంబర్ గల ఆటోను నడుపుతూ ఉన్నాడు. మంగళవారం రాత్రి సుమారు 08.30 గంటల సమయంలో ఒంగోలులోని సుజాత నగర్ వద్దకు వచ్చే సరికి పరిటాల సురేష్ యొక్క కుటుంబ సభ్యులు సూట్ కేసుతో ఆటో ఎక్కి ఒంగోలులోని లక్కీ షాపింగ్ మాల్‌కు వెళ్లాలని చెప్పగా ఆటోను అక్కడికి తీసుకుని వెళ్లాడు. అంతటా ఆటో డ్రైవర్‌కు బాడుగ డబ్బులు ఇచ్చి షాపింగ్ మాల్‌లోకి వెళ్ళుతూ వారితో తీసుకుని వచ్చిన సూట్ కేసును ఆటోలో మర్చిపోయారు. తన ఆటోలో సూట్ కేసును అద్దంకి బస్టాండ్ సెంటర్ వద్ద గమనించి మర్చిపోయిన వారి కోసం షాపింగ్ మాల్ వద్ద వెతకగా వారు కనిపించకపోవడంతో ఆ సూట్ కేసును ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి పోలీసు వారికి అప్పచెప్పారు. పోలీసు వారు ఆ సూట్ కేసును ఓపెన్ చేసి చూడగా అందులో సుమారు 7 సవర్ల గల హారం, నెక్లెస్ గల బంగారు ఆభరణాలు (వాటి విలువ సుమారు రూ.2,50,000), విలువైన దుస్తులు ఉన్నట్లు గుర్తించారు. కొంత సమయం తరువాత సూట్ కేసును లక్కీ షాపింగ్ మాల్ దగ్గర ఆటోలో మర్చిపోయినట్లు ఫిర్యాదు చేయడానికి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గరకు పరిటాల సురేష్ వెళ్ళగా (తరువాయి 4లో...)

## రైతులకు నష్టం వాటిల్లకుండా చూడండి

ట్రాన్స్‌ఫార్మర్ చోరీల పై ఎస్పీని కలిసిన విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)
ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ కెవిజి సత్యనారాయణ జిల్లాలో జరుగుతున్న వరుస ట్రాన్స్‌ఫార్మర్ చోరీల మీద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. గడిచిన నాలుగేళ్లలో ఉమ్మడి జిల్లా మొత్తం మీద 400కు పైగా ట్రాన్స్‌ఫార్మర్‌లు (తరువాయి 4లో...)

## కేబుల్ మాఫియా డాన్ కృష్ణమోహన్‌ని ఆటలు ఒంగోలులో సాగవు

కొండూరి విశ్వసేన్ ఆగ్రహం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)
స్థానిక ఒంగోలులో బాపూజి మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా జరిగిన విలేకరుల సమావేశంలో మై కేబుల్ ఎండీ కొండూరి విశ్వసేన్ కేబుల్ మాఫియా డాన్ కృష్ణ మోహన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒంగోలులో గత 20 ఏళ్ల నుంచి కేబుల్ రంగంలో విశిష్టత అనుభవం కలిగి ప్రశాంత వాతావరణంలో ఒంగోలు ప్రజలకు కేబుల్ టీవీ ప్రసారాలు అందిస్తూ ప్రజామన్నలు పొందడం వారికి వినోదాన్ని పంచడం ప్రసారాలకు అంతరాయం కలగకుండా నిరంతరం కేబుల్ ప్రసారాలు అందిస్తున్న ఏకైక సంస్థ మై కేబుల్ అలాంటి సంస్థపై విజయవాడ సిటీ కేబుల్ ఎండి కృష్ణమోహన్ ఒక కుట్ర చేసి గొడ్డలి పెట్టులా అరాచకాలు ఒంగోలులో ప్రారంభించాలని చూస్తున్నారని ఇటువంటివి సమర్ధవంతంగా మైకేబుల్ ఎండీవిశ్వసేన్ ఎదుర్కోవడం జరిగింది. గత ఆరు నెలల నుంచి విజయవాడ సిటీ కేబుల్ ఎండి కృష్ణమోహన్ అందిస్తున్న ప్రసారాలు మై కేబుల్ లో ఒంగోలు ప్రజలకు అందిస్తూ ఉన్నారు హఠాత్తుగా మై కేబుల్ ఎండికి రావాల్సిన బకాయి ఇవ్వకుండా ఈ రోజున విజయవాడ సిటీ కేబుల్ ఎండి మనుషులు మై కేబుల్ వైర్లను కట్ చేసి ప్రసారాలను నిలుపుదల చేశారు. వాటిని దారి మళ్లించి వేరే రూపంలో ప్రసారాలు చేసే కుట్ర కృష్ణమోహన్ చేశారు. ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఒంగోలు పోలీస్ వారిని కోరారు. అలాగే ప్రశాంతంగా ఉన్న ఒంగోలు ప్రజలను, కేబుల్ వ్యాపారస్తులను సమస్యల సుడిగుండంలోకి నెట్టేలా కృష్ణమోహన్ కుట్ర చేశారు. కృష్ణమోహన్ అలియాస్ విజయవాడ సిటీ కేబుల్ మాఫియా డాన్‌ను వెంటనే అరెస్టు చేసి మై కేబుల్ ఎండీకి రావాల్సిన బకాయిని ఇప్పించేలా ఒంగోలు పోలీస్ వారు చర్య తీసుకోవాలని మైకేబుల్ ఎండీ కొండూరి విశ్వసేన్ విజ్ఞప్తి చేశారు.



# ఇక్కడ టీడీపీ.. అక్కడ వైసీపీ..!

అన్నం పెడతాడని వారి నమ్మకం. అదే తరహాలో కోవర్టు రాజకీయం నడిపేవారు కూడా అప్పుడు అదే తరహాలోనే ఇక్కడ రాజకీయం నడిపి పార్టీని నమ్ముకున్న సిద్ధాంతాన్ని పూర్తిగా నట్టేట ముంచారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తుంటే ఆ దీక్షా శిబిరం వద్ద సింగరాయకొండ మండలానికి సంబంధించిన పలువురు రాజకీయ నేతలు అక్కడ ప్రత్యక్షమయ్యారు. అసలు వాస్తవం మాట్లాడకుంటే ఆ పలువురు నేతలు ఏ పార్టీకి సంబంధించిన వారు ఎన్నికల సమయంలో ఏ పార్టీకి ఓట్లు వేయించారు. ఏ పార్టీని నట్టేట ముంచారు ఏ పార్టీ రాజకీయ నాయకులు వద్ద అందిన కాడికి దోసుకున్నారు అని వైసీపీ అసలు సిసలైన నాయకులు, కార్యకర్తలు పలువురు ఆరోపిస్తున్నారు పట్టుమని 10 ఓట్లు లేని వారు కూడా ఢిల్లీలో ప్రత్యక్షమవడం అధినాయకుడు వద్ద ఫోటోలకు ఫోజులు ఇవ్వటం అవి కాస్త గ్రూపులో షేర్ చేయటం అసలు సిసలైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పలువురు విస్తుపోతున్నారు. పార్టీలో కష్టపడి పార్టీకి ఓట్లు వేయించిన వారికి వెన్నుపోటు రాజకీయాలు పొడుస్తూ పార్టీలో ఉంటూ వైసీపీ పార్టీని దెబ్బతీస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులతో చేతులు కలిపి వైసీపీ పార్టీలో ఉన్న పలువురు రాజకీయ కోవర్టులు వెన్నుపోటు రాజకీయాలకు దారి తీసిన వైనం కార్యకర్తలు ఎప్పటికీ మర్చిపోరు ఇక్కడ పార్టీ గెలుపు కోసం కష్టపడింది ఎవరు పార్టీలో ఉంటూ వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరు? అన్న విషయం మాజీ మంత్రి సురేష్ ఒక్కసారి పూర్తిస్థాయిలో ఆలోచించి నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఆయనపై ఆధారపడి ఉంది. కార్యకర్తలను అక్కున చేర్చుకోవలసిన నాయకులు వారిని పూర్తిగా విస్మరిస్తే ఇక మిగిలేది వారికి గుండు సున్న మాత్రమే. ఇప్పటికైనా మాజీమంత్రి సురేష్ పెద్ద మనసుతో ఆలోచించి పార్టీకి ఎవరు ద్రోహం చేశారు. ఎవరు వెన్నుపోటు రాజకీయాలు నడిపారు అనే విషయంపై ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనా బుధవారం నాడు ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న పలువురు వైసీపీ కోవర్టు రాజకీయం నడిపే వారి ఫోటోలు చూసిన అసలు సిసలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదేనా రాజకీయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వెన్నుపోటు రాజకీయాలు చేసే వారికి నాయకుల సపోర్టు ఉంటుందా? పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నాయకులు గుర్తించరా అన్న ప్రశ్న కూడా ఇక్కడ సందేహం వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనా కొండపి నియోజకవర్గం పరిధిలో 6 మండలాల్లో గడచిన శాసనసభ ఎన్నికల్లో వైసీపీకి వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరు పార్టీని అడ్డం పెట్టుకొని సంపాదించుకుంది ఎవరు పార్టీలో కోవర్టు రాజకీయాలు నడిపే వారిపట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతవరకు చర్యలు తీసుకుంటారోనని వైసీపీ అసలు సిసలైన కార్యకర్తలు చెప్పుకుంటున్నారు.

# రైతులకు నష్టం వాటిల్లకుండా చూడండి

దొంగలించబడ్డాయన్నారు. ఆ చోరీ ద్వారా విద్యుత్ సంస్థకి, రైతులకు ఎంతో నష్టం వాటిల్లిందన్నారు. దీని మీద పోలీస్ వారితో సమగ్ర విచారణ జరిపించి దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. దీని పై ఎస్పీ దామోదర్ వెంటనే స్పందించి సిఐలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం చేసేనేరస్థులను తొందరగా గుర్తించి రైతులకు, విద్యుత్ సంస్థకు నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ బిటి నాయక్, ఏఈ సంతోష్ పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 24)

పొదిలి పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారంటూ ఆటో డ్రైవర్లకు పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జునరావు కౌన్సెలింగ్ ఇచ్చారు. వాహనదారులకి ప్రజలకి ఇబ్బందులు కలిగించకుండా ఆటోలు నడపాలని డ్రైవర్లకు సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పరిమితికి నుంచి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. నియమ, నిబంధనకు విరుద్ధంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్‌లను సిఐ హెచ్చరించారు. ఆటో డ్రైవర్‌ల కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఎస్ఐ జి కోటయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

ఆ సూట్ కేసును చూపించగా తనదేనని చెప్పారు. అందులోని బంగారపు వస్తువులను, బట్టలను చెక్ చేసుకొనగా అన్ని సరిగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆ సూట్ కేసును, బంగారు ఆభరణాలను తాలూకా పోలీస్ సిఐ షేక్ ఖాజావలి బాధితులకు అందజేశారు.

**ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందనలు**

విలువైన బంగారు ఆభరణాలతో దొరికిన సూట్ కేసును ఎంతో నిజాయితీగా పోలీసులకు అప్పగించి తన ఔన్నత్యం చాటుకున్న ఆటో డ్రైవర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శాలువా కప్పి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. బంగారమున్న సూట్ కేసును తమకు తిరిగి అప్పగించి తమలో తిరిగి ఆనందాన్ని నింపినందుకు సూట్‌కేస్ పోగొట్టుకున్న వ్యక్తి, వారి కుటుంబ సభ్యులు పోలీసులకు, ఆటో డ్రైవరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐ షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకరమణయ్య జయంతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 24)

మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఈ నెల 24వ తేదీన గ్రంథాలయ ఉద్యమనేత, గ్రంథాలయ పితామహుడిగా కీర్తి ప్రతిష్టలు అందుకున్న స్వర్గీయ అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి సంద్భంగా, గ్రంథాలయ పాలకులైన దాసరి కోటేశ్వరరావు , అధ్వర్యంలో అయ్యంకి వారి చిత్రపటానికి పూలమాల వేస్తూ గ్రంథాలయ ఉద్యమంలో వారు చేసిన కృషిని, తలుస్తూ వారు ప్రకృతి వైద్యంలో సిద్ధ హస్తులు, గ్రంథాలయాల అభివృద్ధికి, వ్యాప్తికి విశేష కృషిని కొనియాడుతూ మనం అందరం వారిని ఆదర్శంగా తీసుకొని మన గ్రంథాలయాలు కాపాడుకోవాలని మన గ్రంథాలయ పాలకులైన దాసరి కోటేశ్వరరావు చాలా చక్కగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో సమస్యలు గుర్తించి పరిష్కరించండి

## బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవీ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 24)

మండలంలోని అన్ని గ్రామాలలో వర్షాకాలం స్టార్ట్ అవడంతో వివిధ గ్రామాలలో పారిశుధ్యం సరిగా లేకపోవడం వలన దోమల బెడదతో పాటు వివిధ రకాల అంటువ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . అన్ని గ్రామాల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని రోగాలు బారిన పడకుండా చూడాలని పెద్దారవీడు ఎంపీడీవో రాజ్ కుమార్‌కి బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవీ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో రాజ్ కుమార్ సానుకూలంగా స్పందించి సంబంధిత గ్రామ అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలకు ఆదేశించి చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. మండలంలోని గ్రామాలలో కోతులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు దానికి సానుకూలంగా స్పందించి దానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కన్వీనర్ ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా పెద్దారవీడు మండలం అధ్యక్షులు బత్తుల పాలంకయ్య, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి లక్ష్యం కోసం ప్రతి ఒక్కరూ పనిలో నిమగ్నమవ్వాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)

ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో జరిగిన ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఈఎఫ్ వీహెచ్పీఎస్ ఎంజెఎఫ్, అనుబంధ సంఘాల జిల్లాస్థాయి కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నేలపాటి రాజు మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు తోరటి ఆనంద మాదిగ మాట్లాడుతూ మాదిగల లక్ష్యం ఎస్సీ వర్గీకరణ తీర్పు అతి త్వరలోనే రాబోతుందన్నారు. ప్రస్తుతం మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్మాణం చేపట్టడంలో భాగంగా గ్రామ, మండలాల నిర్మాణంతో పాటు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఆగస్టు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని కోరారు. మాదిగ జాతి లక్ష్యం కోసం ప్రతి ఒక్కరూ పనిలో నిమగ్నం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నర్సింగరావు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోసిపాతల రవి మాదిగ జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు కత్తి ఐజాక్ మాదిగ, ఎం ఇ ఎఫ్ సీనియర్ నాయకులు కిషోర్ మాదిగ, బాపట్ల జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ , జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కోటి మాదిగ , ఒంగోలు నియోజకవర్గం ఎంఎస్పి ఇన్చార్జ్ తిరువీధి బాబు మాదిగ, జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫారమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, కొండపి నియోజకవర్గం ఎంఎస్పీ ఇన్చార్జి పూనూరి క్రిస్టఫర్ మాదిగ, ఒంగోలు నగర అధ్యక్షులు విల్సన్ మాదిగ, మార్కాపురం ఎం ఎస్ పి ఇంచార్జ్ కాశిరావు మాదిగ, రావినూతల కోటయ్య మాదిగ, జె పి రాజు మాదిగ, పల్లె రవీంద్ర మాదిగ, పంది ప్రభుదాసు మాదిగ , ప్రేమల యోహాను మాదిగ, నందిపాటి సుధీర్ మాదిగ, కోమ్ము యోహాను మాదిగ, సింహాద్రి జై రావు మాదిగ, మెత్తల రాజారావు మాదిగ, విహెచ్ పి ఎస్ కిన్నెర ఇశ్రాయేలు మాదిగ, గూడూరి శేఖర్ మాదిగ, గిద్దలూరు ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ చల్లగాలి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ది ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

## వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఒంగోలు ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)

ది ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఒంగోలు ఏ1 ఫంక్షన్ హాల్, ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నిక నిర్వహణ జెమిని శ్రీనివాసరావు, మట్టా సత్యం, ఉదయ్ హరిబాబు నిర్వహించారు. నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షుడు దగ్గుపాటి వెంకట్రావు, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి చంద్ర, సెక్రటరీ దొడ్డా చంద్రశేఖర్,ట్రెజరర్ షేక్ రసూల్, జాయింట్ సెక్రటరీ చెన్నుపాటి భాస్కరరావు, గోపిశెట్టి శ్రీనివాసరావులు ఉన్నారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అసోసియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. వెల్ఫేర్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరి అందుబాటులో ఉంటూ అసోసియేషన్‌ను అందరికి ఆదర్శంగా ముందుకు నడుపుతామని తెలిపారు.




**సీనియర్ ఫోటో గ్రాఫర్స్‌కి సన్మానం**

పద్మ స్టుడియో మహేశ్వరరావు, స్టార్ స్టుడియో రామచంద్రరావు, రేఖా స్టుడియో లక్ష్మయ్య, గోపికృష్ణ స్టుడియో గోపి, సిరి వీడియో రమేష్, వందన సమర్పణ శర్వాణి సురేష్, (పాత కమిటి సెక్రటరి). ఈ కార్యక్రమంలో కతారి లక్ష్మణరావు, సారిక శ్రీను, నిమ్మగడ్డ రమేష్, బంగారు, మన వెంకటేష్ ప్రదీప్, ఒంగోలు నగరంలోని ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కలర్ ల్యాబ్స్, మిక్సింగ్ సెంటర్స్, ఫోటో గూడ్స్, ఫ్రేమ్ వర్క్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటి రవిని కలిసిన ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 24)

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అమరావతి సచివాలయంలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని కలిసి వినతిపత్రం అందజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే తగిన చర్యలు తీసుకొని ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

# నాంచారమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా ఐదు రోజులు భక్తులకు ఉచిత వైద్య సేవలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)

కొత్తపట్నం నాంచారమ్మ తల్లి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అమ్మవారి భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మ వారి గుడి ఎదురుగా ఉన్న అర్చ్ వద్ద గల హెల్త్ సబ్ సెంటర్‌లో జులై 24 నుంచి 28వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో తిరునాళ్లకు వచ్చే భక్తులకు అవసరమైన పరీక్షలు, ఫస్ట్ ఎయిడ్ ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అమ్మవారి భక్తులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరం తిరునాళ్లు జరిగే ఐదు రోజులు జరుగుతుందన్నారు. ఇందులో అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బంది పాల్గొని భక్తులను పరీక్షిస్తారన్నారు. తిరునాళ్ళలో ఆరోగ్యపరంగా ఎవరికైనా ఏదైనా ఎమర్జెన్సీ వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నంబర్ 8184828282 ను సంప్రదించవచ్చన్నారు.

# శిక్షా సప్తాహ్ క్రీడా కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జులై 24)

శిక్షా సప్తాహ్ క్రీడా కార్యక్రమంలో భాగంగా బుధవారం గవర్నమెంట్ హై స్కూలు మైనంపాడులో సర్వ శిక్ష ఏఎంవో రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు డీవీఎల్ నరసింహారావు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కె.వనజ, ఉపాధ్యాయులు ఓబుల్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ర బిళ్ళ, ఉప్పు చీర, ఏడు పెంకులు, అష్టా చమ్మ తదితర సంప్రదాయ క్రీడలు ఆడారు.

# గూడూరులో గంజాయి, రౌడీయిజాన్ని అరికట్టాలి

## హోం మినిస్టర్‌కు పాశం సునీల్ వినతి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 24)

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హెూమ్ మినిష్టర్ ఛాంబర్ నందు హెూం మంత్రి వంగలపూడి అనిత ను గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం నందు రౌడీయిజంను, గంజాయి, మత్తు పానియాల సరఫరాను అరికట్టాలన్నారు. లా అండ్ ఆర్డర్ సరిగా పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన హెూం మంత్రిని కోరారు అన్నారు. ఈయన వెంట నాయకులు వాటంబేడు శివకుమార్, గణపర్తి కిషోర్ నాయుడు,కేతంరెడ్డి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమర్ధత వల్లే బడ్జెట్‌లో ఏపీకి నిధులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 24)

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సమర్ధత వల్లే బడ్జెట్లో ఏపీకి భారీగా నిధులు వచ్చాయని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో... జగన్మోహన్ రెడ్డి కేసులో మాఫీ కోసం ఢిల్లీ చుట్టూ తిరిగారని, చిన్నాన్న కేసులో అవినాష్ రెడ్డిని కాపాడాలంటూ మోడీ కాళ్ల మీద పడ్డారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.. సమర్ధవంతమైన నాయకత్వం ఉంటే ఏపీకి భారీగా నిధులు వస్తాయని చంద్రబాబు నాయుడు నిరూపించారంటూ ఆయన వ్యాఖ్యానించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు.. రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్లు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటిం చడానికి స్వాగతిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారని వెల్లడించారు.. జగన్మోహన్ రెడ్డికి రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన కడప జిల్లా అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని.. వెనుకబడిన ప్రాంతంగా దాన్ని గుర్తించి.. కేంద్రం ద్వారా నిధులు వచ్చేలా చంద్రబాబు చేస్తున్నారంటూ వెల్లడించారు. జగన్ దెబ్బకి గత ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాలేదంటూ మండిపడ్డారు.

**ప్రతిపక్ష హెూదా కోసం కోర్టుకి వెళ్లడం సిగ్గుచేటు..**

అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ జగన్మోహన్ రెడ్డి హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా జగన్మోహన్‌రెడ్డికి ఇంకా సిగ్గు రాలేదంటూ ధ్వజమెత్తారు. పరిపాలన చేతగాని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని, 20 ఏళ్ల పాటు ఏపీ వెనక్కి వెళ్ళిందంటూ కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. సమర్ధత కలిగిన చంద్రబాబు వద్ద జగన్మోహన్‌రెడ్డి క్లాస్‌లు తీసుకోవాలన్నారు.. ఢిల్లీలో దీక్ష పేరుతో జగన్మోహన్ రెడ్డి కొత్త నాటకమాడుతున్నారంటూ విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో కువ్వారపు బాలాజీ,మొయినుద్దీన్, వెళ్లూరు పెంచిల్ బాబు, భ్రమ నాయుడు, ఫ్రీగలా నవీన్, కరీముల్లా ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



- కేసులు మాఫీ కోసం జగన్ ఢిల్లీకి వెళ్లారు
- చంద్రబాబు, పవన్ రాష్ట్ర ప్రయోజనాలు కోసం వెళ్లారు
- చిన్నాన్న హత్య కేసు నుంచి బయటపడేందుకు బీజేపీ నేతల కాళ్ల మీద పడ్డారు
- ఢిల్లీ పెద్దల్ని చంద్రబాబు రెండుసార్లు కలిసినందుకే బడ్జెట్‌లో 15 వేల కోట్లు అమరావతికి వచ్చాయి
- ప్రతిపక్ష హెూదా కావాలని లెవన్ రెడ్డి కోర్టుకు వెళ్లడం సిగ్గుచేటు..
- పాలన గురించి చంద్రబాబు దగ్గర క్లాస్‌లు తీసుకో..
- జగన్ దెబ్బకి గత ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాలేదు
- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయ్

నెల్లూరులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి

# వెనుకబడిన ప్రకాశం జిల్లాకు కేంద్రం నిధులు పెంచాలి

## ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుచూ ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి రాజధానికి, పోలవరానికి మొదలగు అభివృద్ధి పనులకు నిధుల మంజూరుతోపాటు, ప్రకాశం జిల్లాతో పాటు తదితర జిల్లాలను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి నిధులు కేటాయించినందుకు ప్రధానమంత్రి, నరేంద్ర మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి, నిధుల కేటాయింపుకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలతో ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడంతో అన్ని రంగాలలో ఈ జిల్లా ఇప్పటకీ బాగా వెనుకబడి అభివృద్ధి చెందలేదని, 12వ లోక్ సభ నుంచి - 26 సంవత్సరాలగా ఈ విషయమై పోరాటం చేస్తున్నానని, ఈ జిల్లాకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరచవలసినదిగా అటు కేంద్రాన్ని ఇటు రాష్ట్రాన్ని నేను కోరుచునేవున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేవలం 34 కోట్లు మంజూరు చేస్తే, అందులో 49 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడిందని, ప్రస్తుతం ప్రకాశం జిల్లా జనాభ విపరీతంగా పెంరిగిన దృష్ట్యా, కేంద్ర బడ్జెటులో ప్రకటించిన 50 కోట్లు నిధులు మరీ తక్కువగా ఉండి ఏవిధంగాను అభివృద్ధికి సరిపోవని, కనుక నిధులు గణనీయంగా పెంచాలని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి, రావు ఇంద్రజిత్ సింగ్‌ని, మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. దానికి మంత్రి సమాధానమిస్తూ ఆకాంక్ష జిల్లాలకు ప్రత్యేకంగా కేంద్రం ఇటువంటి నిధులు ఇవ్వదని, ఇప్పటికే ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి వాటికి సంబంధించిన నిధులను కూడా కేటాయించటం జరుగుతుందని సమాధానం ఇచ్చారు.

# ఎస్పీ దామోదర్‌ను కలిసిన బీజేపీ ఎస్సీ మోర్చా ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోజీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 24)

ఇటీవల ప్రకాశం జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన ఏ ఆర్ దామోదర్‌ని ఛాంబర్ నందు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. మోజి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. కలిసిన వారిలో శిరీష్ అన్నారు.

# ఒంగోలు డైరీని అమూల్ కబంధహస్తాల నుంచి కాపాడాలి

## తగిన నిధులు కేటాయించి, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో డైరీ నిర్వహణ సాగాలి

## నేడు మల్లయ్య లింగం భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)

ఒంగోలు డెయిరీని అమూల్ కబంధహస్తాల నుంచి డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో నిర్వహించే నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాల బాటలో నడిచే ఒంగోలు డెయిరీని సహకార చట్టం నుండి కంపెనీ యాక్ట్ లోకి తీసుకుపోయిన నాడే ఒంగోలు డెయిరీ నష్టాల బాట పట్టింది అన్నారు. ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం పాల రైతులను, పాల డెయిరీ సహకార సంఘాలను, డెయిరీ సిబ్బందిని ఇటువంటి సంప్రదింపులు జరపకుండా దీనిని అమలుకు అప్పనంగా అప్పగించిందన్నారు. అప్పటివరకు వేల లీటర్లలో వస్తున్న పాలు ఒక్కసారిగా వందల లీటర్లలోకి తగ్గిపోయాయన్నారు. దీంతో డెయిరీ పూర్తిగా నష్టాల బాటలో నడిచింది అన్నారు. దీంతో పాల రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. ప్రైవేటు డెయిరీలను ఆశ్రయించి తప్పని స్థితిలో పాలు పోసారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డెయిరీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి, ప్రభుత్వం ఆధీనంలోనే డెయిరీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## ప్రాంతీయ విద్యను పెంపొందించడానికి శ్రీ సిటీ చిన్మయ సిబిఎస్ స్కూల్‌ని విస్తరింపజేయాలి




**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 24)**

శ్రీ సిటీ చుట్టుపక్కల ప్రాంతాలలో విద్యావకాశాలను పెంపొందించే దిశగా శ్రీ సిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీ సిటీలోని తమ సిబిఎస్ పాఠశాలను విస్తరించాలని చిన్మయ మిషన్ స్వామీజీలకు పిలుపునిచ్చారు. చెన్నై నుంచి స్వామి మిత్రానంద , విశాఖపట్నం నుండి స్వామి రఘువీరానంద సందర్శించిన సందర్భంగా, ఇతర చిన్మయ మిషన్ ప్రతినిధులతో కలిసి, డాక్టర్ సన్నారెడ్డి శ్రీ సిటీ యొక్క పురోగతి మరియు కార్యక్రమాలను ప్రదర్శించారు. ఇండస్ట్రియల్ హబ్ యొక్క ప్రత్యేకతలు, కొనసాగుతున్న సామాజిక బాధ్యత ప్రాజెక్టులు, శ్రీవాణి ఫోరం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన హైలైట్ చేశారు. శ్రీ సిటీలోని చిన్మయ విద్యాలయంలో కెపాసిటీ, సెక్షన్ల సంఖ్య పెంచాలని డాక్టర్ సన్నారెడ్డి ప్రత్యేకంగా అభ్యర్థించారు. స్థిరమైన 100% ఉత్తీర్ణత రేటుకు ప్రసిద్ధి చెందిన ఈ పాఠశాల స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విజ్ఞప్తికి స్వామీజీలు సానుకూలంగా స్పందించారు. శ్రీసిటీ నర్సరీ వద్ద ఉన్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని, సమీపంలోని చెరివి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని కూడా ప్రతినిధి బృందం సందర్శించింది. శ్రీ సిటీ పురోగతి మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌కు ముగ్ధులయిన స్వామీజీలు డాక్టర్ సన్నారెడ్డి ప్రయత్నాలను మెచ్చుకున్నారు మరియు విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడానికి , ఈ ప్రాంతం యొక్క సమగ్ర అభివృద్ధికి దోహదపడేందుకు శ్రీ సిటీ యొక్క నిబద్ధతతో ఈ చొరవ సరిపోతుందని చెప్పారు.

## ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా వచ్చేందుకు సీపీఎం పార్టీ కృషి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)**

కేంద్ర ప్రభుత్వం 2024-35బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రకాశం జిల్లాను వెనకబడిన ప్రాంతంగా గుర్తించడం వెనుక సీపీఎం పార్టీ కృషి ఉందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. తొలుత ఈ అంశాన్ని జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం చేయడం కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ పాదయాత్ర చేపట్టి పోరాటం చేశామన్నారు. రెండోవది వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని జిల్లా పరిషత్ సమావేశం లో తీర్మానం చేయాలని పట్టుబట్టి సమావేశం జరుగుతున్నప్పుడు




బయట బైఠాయించి, తీర్మానం చేసేంతవరకు పోరాటం చేసామని, ఈ సందర్భంగా 20 మందిపై కేసులు కూడా నమోదు చేశారని గుర్తు చేశారు. మూడోవది కలక్టరేట్ ఎదుట ఒకరోజు దీక్ష నిర్వహించగా అనుమతి లేదని టెంట్ కూడా తీసేశారు, ఎర్రటి ఎండలో సాయంత్రం వరకు అలాగే నిరసన తెలియజేశారు. ఈఘటనపై 20 మందిపై కేసు నమోదు చేశారన్నారు. నాల్గోవ పోరాటం వెనకబడిన జిల్లాగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కలెక్టరేట్ ఎదుట ముట్టడి కార్యక్రమం నిర్వహించగా ప్రభుత్వం సిపిఎం నాయకులపై కేసు నమోదు చేసి మొత్తం 7 మహిళలు 43 పురుషులను ఒంగోలు సబ్ జైలుకు పంపారన్నారు. జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించడంతోపాటు నిధులను కూడా కేటాయించి అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నట్లు సీపీఎం పార్టీ నాయకులు తెలిపారు.

## ఆధార్ క్యాంపునకు విశేష స్పందన

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 24)**

మార్కాపురం మండలంలోని జమ్మనపల్లి ఆవాసంలో ఆధార్ క్యాంపును ఎంపీడీవో తోట చందన బుధవారం సందర్శించారు. జమ్మనపల్లిలోని ఎస్టీలు, పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జమ్మనపల్లిలో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు చందన తెలిపారు. 26 మంది సభ్యులు బయోమెట్రిక్



అప్‌డేషన్, కొత్త ఎన్‌రోల్‌మెంట్, ఆధార్-మొబైల్ లింక్ సేవలతో సహా వివిధ ఆధార్ సేవలను వినియోగించుకున్నారు. ఎస్టీ ఆవాసాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిబిరం ఎంపీయుపి స్కూల్‌లో నిర్వహిస్తున్నందున, చాలా మంది పాఠశాల పిల్లలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు. గజ్జలకొండలో నిర్వహించిన ఆధార్ క్యాంప్‌కు 38 మంది సేవలను వినియోగించుకోగా మంచి స్పందన లభించింది. నేడు గజ్జలకొండ సచివాలయంలో ఆధార్ క్యాంపు కొనసాగుతోంది. రెండవ ఆధార్ క్యాంపు రేపు నికరంపల్లి సచివాలయంలో నిర్వహిస్తారన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి

### ఆంధ్ర మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 24)**

మనకు ఉన్నంతలో పేదలకు సేవా కార్యక్రమాలు చేసే మనస్తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి అన్నారు. గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ గూడూరు శాఖ అధ్యక్షురాలు జీవని తండ్రి వర్ధంతి సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ నేటి కార్యక్రమానికి దాతగా వ్యవహరిస్తున్న జీవని ఆరేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఇదే తరహాలో తమ క్లబ్బుల్లో ఉన్న సభ్యులు పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ తనూజ, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హృదయాలను కదిలించే గబ్బిలం గుర్రం జాషువా

### కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 24)**

నవయుగ కవి చక్రవర్తి మూఢచారాలపై కవిత్వముతో తిరుగుబాటు తెలుగు సాహితీ వనములులో పూసిన కవితా సుమం గుర్రం జాషువా అని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణములోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్నటువంటి గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గుర్రం జాషువా ఆధునిక కవుల్లో ప్రముఖ స్థానం పొంది ఉన్నారని, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన సాహిత్య సృష్టికర్తగా ఖ్యాతిగాంచారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూడాచారాలపై పోరు కొనసాగించారు. గుర్రం జాషువా చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, డాక్టర్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ రామణ బోయిన ప్రశాంతి, శ్రీనివాస్ యాదవ్, ఓకే రెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ వెంకటరమణ మృతికి నివాళులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 24)**

అదృశ్యమై రెండు రోజుల క్రితం ఏలూరు కాలువలో శవమై కనిపించిన నరసాపురం ఎంపిడిఓ వెంకట రమణ మృతికి మార్కాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మార్కాపురం తాలూకా యూనిట్ తరుపున నివాళులర్పించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం తాలుకా యూనిట్ అధ్యక్షుడు కేవీ రమణారెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారి తోట చందన, కార్యాలయ సిబ్బంది, డిఎల్‌డిఓ కార్యాలయ సిబ్బంది, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ రెండు నిమిషాలు వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు.

## ఏపీఈజేయు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శేష జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)**

ఒంగోలు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవనంలో ప్రకాశం జిల్లా ఏపీ అధ్యక్షుడు వల్లప్రోలు శేష కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి పాల్గొని కేక్ కటింగ్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేష కుమార్ పుట్టినరోజు వేడుకలు అసోసియేషన్ తరపున నిర్వహించినందుకు చాలా సంతోషమని ఇక్కడికి విచ్చేసిన రిపోర్టర్స్, కెమెరామెన్‌లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మీడియా కెమెరామెన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ శేష కుమార్ ఒక మంచి రిపోర్టర్ అని అనతి కాలంలోనే అందరిలో కలిసిపోయారని భవిష్యత్తులో ఇలాంటి జన్మదినాలు జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జజ్జర ఏడుకొండలు, కార్యదర్శి షణ్ముఖ వెలుగు ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్. నేటి ఆయుధం జిల్లా రిపోర్టర్ ఎస్.కె కాలేశావలి, విఎస్ఎన్ ఛానల్ అధినేత రాఘవ, పి9 కెమెరామెన్ శివ, వారధి కెమెరామెన్ సుబ్బారావు, ఉదయ అక్షరం ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్, అక్షర ప్రకాశం ఎడిటర్ శ్రీనివాస్, కలల దండోరా ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, విశాలాంధ్ర రిపోర్టర్ నాగేశ్వరరావు, మై కేబుల్ కెమెరామెన్ శ్రీనివాసచారి, న్యూస్ టైం రిపోర్టర్ సాయిరెడ్డి, అశోక్, రామకృష్ణ, సాంబశివరావు, కెమెరామెన్ అనిల్, తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## దివ్యాంగులకు స్వచ్ఛందంగా సేవ చేసిన వారికి జాతీయ అవార్డులు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 24)**

కేంద్ర ప్రభుత్వ సాంఘిక న్యాయం, సాధికారిక శాఖ, న్యూ ఢిల్లీ వారు అసాధారణ విభిన్న ప్రతిభావంతులుకు (దివ్యాంగులకు) కృష అభ్యున్నతి కోసం పాటు పడుతూ వారి సేవలో నిమగ్నులై ఉన్న ప్రకాశం, బాపట్ల జిల్లాకు చెందిన వ్యక్తులు, సంస్థలు వివిధ స్వచంద సంస్థలు కేంద్ర ప్రభుత్వం వారు 2024 సంవత్సరాలకు గాను జాతీయ అవార్డులుతో , తగిన పారితోషకాలతో వారిని సత్కరించదలచారు. ఈ అవార్డులకై కేంద్ర వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చును. ఈ అవార్డులు పొందుటకు కావాల్సిన అర్హతలు, మార్గదర్శకాలు పైన తెలుపు బడిన వెబ్ సైట్ లో పొందు పరిచి ఉన్నారు. ఈ అవార్డులకు కేవలం ఆన్ లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎటువంటి మాన్యువల్ కాపీలను పరిగణలోకి తీస్కోబడువు. కావున, ఆశక్తి కలిగిన వారు ఈ నెల 31వ తేదీ లోపల ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అన్ని మార్గదర్శకాలుకు అనుగుణంగా ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వం వారు తేది. 3.12.2024న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నాడు అవార్డులు ప్రధానం జరుగుతాయన్నారు. ఒక్క ప్రకటనలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధులసంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి అర్చన తెలియజేశారు. ఇతర వివరాలకు కార్యాలయపు ఫోన్ నెం 08592-281310ని సంప్రదించాలని కోరారు.

## వీఆర్వోల అత్యవసర సమావేశం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 24)**

కనిగిరి డివిజన్‌లోని వీఆర్వోల అత్యవసర సమావేశం బుధవారం పొదిలి ఎన్జీవో ఆఫీస్ నందు జిల్లా నాయకత్వం, డివిజన్ నాయకులతో నిర్వహించారు. ఈ సమావేశంలో వీఆర్వోలకి పని భారం ఎక్కువగా ఉన్నది కనుక జిల్లా అధికారులతో మాట్లాడి పని భారం తగ్గించాలని జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి వారికి విన్నవించారు. జిల్లా కార్యదర్శి సిహెచ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలు అన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మన సమస్యలు పరిష్కరించే విధంగా జిల్లా అధ్యక్షులు వారితో కలిసి వీఆర్వోల సమస్యలు పరిష్కరించుతామన్నారు. జిల్లా అధ్యక్షులు వై పి రంగయ్య మాట్లాడుతూ మనం కొత్త ప్రభుత్వం పరిపాలనలో ఉన్నామన్నారు. వీఆర్వోలకు పని ఒత్తిడి ఉన్న మాట వాస్తవమన్నారు. అయితే పని ఒత్తిడి ఉన్నప్పటికీ, ప్రభుత్వమునకు మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయమని వీఆర్వోలకు తెలిపారు. ఈ సమావేశానికి కనిగిరి డివిజన్ పరిధిలోని వీఆర్వోలు, కనిగిరి డివిజన్ అధ్యక్షులు ఎం రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, డివిజన్ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు వైపి రంగయ్య కార్యదర్శి సిహెచ్ ఆదిరెడ్డి, కోశాధికారి కే జానయ్య, రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బెంగుళూరుకు తరలించిన పని చేయని ఓటింగ్ యంత్రాలు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 24)**

జిల్లాలో పనిచేయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బెంగళూరులోని బెల్ కంపెనీకి అధికారులు తరలించారు. ఇప్పటి వరకు వీటిని ఒంగోలు భాగ్యనగర్‌లోని ఈ.వి.ఎం.ల గోదాములలో భద్రపరిచారు. బుధవారం డీ.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి పోలీసు ఎస్కార్ట్‌తో బెంగుళూరు పంపించారు. అందులో కంట్రోల్ యూనిట్లు 72, బ్యాలెట్ యూనిట్లు 95, వీ.వీ.ప్యాట్ లు 155 ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాలేషా బేగ్ (టీడీపీ), దామరాజు క్రాంతికుమార్ (వైసీపీ), బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం (బీజేపీ), రసూల్ (కాంగ్రెస్), యర్రయ్య (బీఎస్పీ), ఇతర అధికారులు ఉన్నారు.



## అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దుకు చర్యలు చేపట్టాలి

### ఢిల్లీలో వాణిజ్య శాఖ మంత్రిని కోరిన ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 24)**

ఢిల్లీలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ని పార్లమెంటు భవనంలో టి.డి.పి. పార్లమెంటరీ పార్టీ నాయకులు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో బీజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలసి అదనపు పొగాకు పై పెనాల్టీ రద్దు గురించి మాట్లాడారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు బాగా అనుకూలించడంతో పొగాకు పంట ఉత్పత్తి అధికంగా జరిగిందని, గతంలో కూడా కేంద్రం పొగాకు పై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేసిందన్నారు. ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు రైతులు అదనంగా పండించిన పొగాకు పంటపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. దానిపై కేంద్ర మంత్రిగారు వెంటనే స్పందించి పెనాల్టీ రద్దు విషయమై ఈ రోజే అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

# కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూలై 24) ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలసి కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందించాలని వినతి పత్రములు అందజేశారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి నుండి వంద పడకల ఆసుపత్రిగా మార్చే ప్రక్రియ వైద్య ఆరోగ్య కమిషనర్ వద్ద ఫైలు పెండింగ్లో ఉన్నందున వెంటనే మంజూరు ఉత్తర్వులు జారీ అయ్యే విధంగా చూడాలని, అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న డయాలసిస్ సెంటర్‌కు శాశ్విత భవనమును మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని,అలాగే శిధిలా వ్యవస్థ లో ఉన్న భవనాలను మార్చి కొత్త భవనం నిర్మాణమునకు నిధులు మంజూరుకు చర్య తీసుకోవాలని కోరారు. అలాగే అసంపూర్తిగా ఆగిపోయిన షెడ్యూల్ తెగల బాలుర వసతి గృహం నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయించే విధంగా చర్యలకు, మౌలిక సమస్యలతో షెడ్యూల్ కులాల బాలుర హాస్టల్‌ని మూసివేయడం జరిగిందని, సదరు హాస్టల్లో వెంటనే ప్రారంభానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరగా ప్రకాశం జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## గెస్ట్ అధ్యాపక పోస్టులకు జూలై 30న ఇంటర్వ్యూలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూలై 24)

స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలులో యూజీ సబ్జెక్టులకు సంబంధించిన కామర్స్, హింది సబ్జెక్టులకు గెస్ట్ అధ్యాపకులకు పోస్టులకు ఆహ్వానం పలికుతున్నారు. సబ్జెక్టులు సంబంధించిన వారు జూలై 31 న ఇంటర్వ్యూలు హాజరు కావలెనని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని పోస్ట్ గ్రాడ్యుయేట్ సబ్జెక్టుల కనీసం 55% మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. నెట్, స్లెట్, పి.హెచ్ డి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అధ్యాపకులు నేరుగా ఇంటర్వ్యూకి తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌తో ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే డెమో ఇంటర్వ్యూకి హాజరుకావాలని ఆమె కోరారు.

## సంగం హౌసింగ్ ఏఈ కరీముల్లా సస్పెండ్



(షణ్ముఖ వెలుగు, సంగం, జూలై 24) మండలంలో సిమెంట్, స్టీల్ అక్రమాల పై అధికారులు విచారణ చేపట్టారు. 1829 బ్యాగుల సిమెంట్, 17495.40 కేజీ స్టీల్ గల్లంతు అయినట్లు అధికారులు గుర్తించారు. అక్రమాలు జరిగాయని నిర్ధారించి జిల్లా కలెక్టర్ ఆనంద్ హౌసింగ్ ఏఈ ఓకరీముల్లాను సస్పెండ్ చేశారు. ఇన్చార్జి ఏఈగా డిప్యూటీ ఇంజనీర్ ముక్తార్ బాషాకి బాధ్యతలు అప్పగించారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల సందర్శన

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జూలై 24)



సూళ్లూరుపేట పట్టణంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల సందర్శనలో భాగంగా 5వ రోజున తిరుపతి జిల్లా సుళ్ళూరుపేట పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలికల హాస్టల్ నందు విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని వెంటనే హాస్టల్ వార్డెన్‌కు సమస్యని పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నవ్య శ్రీ, తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి తేరే సూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన బాధితులకి ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జూలై 24) మండలంలో బైకు ప్రమాదంలో గాయపడ్డ గౌడవ కంటి బాబుకు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ఆధ్వర్యంలో గొరిగే లక్ష్మీనారాయణ టీచర్ రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాధితుడికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేసిన ఉపాధ్యాయులు గొరిగే లక్ష్మి నారాయణకు ధన్యవాదాలు తెలిపారు. అందరికీ అన్నీ ఉన్నా సాయం చేసే గుణం అందరికి ఉంటుందని, సాటి మనిషికి సాయం చేసి చేయూత ఇచ్చే కార్యక్రమం కొందరి చేస్తారన్నారు. ఇందులో ముందు వరుసలో ఉన్న గొరిగే లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తాతపూడి నాని, టి పెద్ద సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాగి తీగలు అమ్మితే సమాచారం ఇవ్వండి

### స్క్రాప్‌షాప్స్ ఓనర్‌లకు పోలీసుల సూచన

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జూలై 24)

మార్కాపురం పట్టణంలో స్క్రాప్‌షాప్స్ ఓనర్‌ని పిలిపించి వాళ్లకి పోలీసులు తగిన సూచనలు ఇచ్చారు. వాటిలో మోటార్లు గానీ, మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్లు గాని, అదేవిధంగా కొంతమంది దొంగలు పొలాల్లో రైతులు వాడే ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి, వాటి ద్వారా వచ్చిన రాగి తీగను తీసుకొని వచ్చి అమ్ముతుంటారు. అలాంటి వైర్లని కొనరాదని, సంబంధిత వ్యక్తుల యొక్క సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలని, ఒకవేళ ఎవరైనా అలాంటి వ్యక్తులు వద్ద నుంచి కొనినట్లు తెలిసిన యెడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



# సంపన్నులకు వరాలు..

### సామాన్యులకు శూన్య హస్తాలు
### కేంద్రం ప్రకటించిన బడ్జెట్ పై
### ఐయఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూలై 24)

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 48,20 512 కోట్ల బడ్జెట్‌లో అధిక భాగం కార్పొరేట్ వైపు పరుగులు తీస్తుందని, దేశంలో 62 శాతం ప్రజలకు పని కల్పిస్తున్న వ్యవసాయ రంగం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో తో పాటు అన్ని కీలక రంగాల్లో బడ్జెట్ కోత విధించి సామాన్యులకు శూన్య హస్తాలు అందించిన బడ్జెట్ వ్యతిరేకంగా పోరాడాలని ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్,మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన గుర్తై పదేళ్లు దాటిన ఇంతవరకు విభజన హామీలు అమలు చేయలేదు. ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదు. రాజధాని అమరావతికి గ్రాంట్ గా ఇవ్వవలసిన 15 వేల కోట్ల రూపాయలు నిధుల్ని ప్రపంచ బ్యాంకు ఇతర ఆర్థిక ఏజెన్సీల ద్వారా అప్పులు ఇప్పించడం వలన ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో కూరుకు పోతుంది తప్ప ప్రయోజనమేమీ లేదని విమర్శించారు. అంతేగాక వ్యవసాయ రంగానికి నిధుల కోత విధించారు, ఎరువుల సబ్సిడీ 24,894 కోట్ల రూపాయలు మేర కోతి విధించారు. ఆహార సబ్సిడీని 7,082 కోట్ల రూపాయలు కోత విధించారు. గ్యాస్ సబ్సిడీ 2023 -24 సంవత్సరంలో 1,2,260 కోట్ల రూపాయలు కేటాయించగా,ఈ బడ్జెట్లో 100 కోట్ల రూపాయల కోత విధించి 11,925 రూపాయలకు కోత విధించారని, యూరియా సబ్సిడీ 2022- 23 బడ్జెట్ లో 1,65,217 కోట్ల రూపాయలు కేటాయించగా, ప్రస్తుత 2024 -25 బడ్జెట్ లో 1,00,346 కోట్ల రూపాయలు కేటాయించి 65 వేల కోట్ల రూపాయలు కోత విధించారని, పంటల బీమా పథకానికి కూడా నిధులు కోత విధించాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రస్తావని లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం పేరుతో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటు" పథకం నిరుద్యోగులకు ఉపాధి కల్పించకపోగా పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తుందని, అలాగే ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్ల రూపాయల నిధులుని ఈ బడ్జెట్లో కొనసాగించార ని, 2023 24 సంవత్సరానికి పెట్టిన ఖర్చు కన్నా తక్కువ కేటాయింపులు కేటాయించాలని ఇప్పటికే ఈ బ.ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు మాసాలలో 41,500.కోట్ల.రూపాయలు ఖర్చు పెట్టారు, ఇక్కడ మిగిలిన ఎనిమిది మాసాలకు 44,500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడానికి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో తీవ్రంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవటానికి ఉపాధి హామీ పథకానికి నిధులు రెండు లక్షల కోట్ల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# నిర్మల సీతారామన్‌కు ధన్యవాదాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 24)



ఒంగోలులో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ముఖ్యంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాలో చేర్చడం పట్ల కేంద్ర మంత్రుల తోటి మాట్లాడి ఒప్పించడంలో పురందేశ్వరి కృషి ఎంతైనా ఉందని తెలియజేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. వారికి భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా తరపున ధన్యవాదాలు తెలిపారు. శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, మధ్య తరహా పరిశ్రమలపై ఈ బడ్జెట్‌లో దృష్టి పెట్టాం.. నాలుగు కోట్ల యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి.. ఈ బడ్జెట్‌తో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నాం.. సమ్మిళిత అభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట.. అదేవిధంగా యువతకు ఐదు ఉద్యోగ పథకాలు.. 4 కోట్ల మందికి స్కిల్ పాలసీ.. కోటి మంది రైతులకు సహజ సేద్యంపై శిక్షణ.. కూరగాయల ఉత్పత్తి, సరఫరాకు ప్రత్యేక చర్యలు, లోక్‌సభలో 2024-25 వార్షిక బడ్జెట్.. విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు.. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు.. వ్యవసాయం డిజిటలైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమం.. 400 జిల్లాల్లో అమలు.. మూడు స్కీంల ద్వారా ఉద్యోగ కల్పన.. కొత్తగా ఉద్యోగాల్లో చేరేవారి కోసం ఈపీఎఫ్‌వో పథకం.. వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు.. 20 లక్షల మంది యువత శిక్షణకు సరికొత్త కార్యక్రమం.. అదేవిధంగా మాది జిల్లా అధ్యక్షులు పి వి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ మహిళలనైపుణ్య అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు. ఆహార,ఇంధనేతర ద్రవ్యోల్బణం 3.1 శాతానికి పరిమితమైంది.. దేశవ్యాప్తంగా అన్ని పంటలకు మద్దతు ధరలను గణనీయంగా పెంచాం.. కనీసం 50 శాతం మిగులు ఉండేలా మద్దతు ధరలు సవరించాం.. ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతూ 4 శాతానికి చేరనుంది.. నాలుగు అంశాలపై మధ్యంతర బడ్జెట్‌లో దృష్టి పెట్టాం..ప్రధానమంత్రి అన్నయోజన పథకాన్ని ఐదేళ్లు పొడిగించాం.. ఉద్యోగం, స్కిల్, ఎంఎస్ఎంఈలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించాం. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి పూర్వోదయ పథకం.. బీహార్, ఏపీలోనూ పూర్వోదయ పథకం అమలు.. గంగానదిపై మరో రెండు బ్రిడ్జీలు.. ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణ.. బడ్జెట్‌లో బీహార్‌కు పెద్దపీట.. బీహార్‌కు ఎక్స్‌ప్రెస్‌వేలు, రహదారులు.. ప్రతి ఏటా 25 వేల మంది విద్యార్థులకు శిక్షణ.. ఉన్నత విద్య చదివే వారికి 10 లక్షల వరకు విద్యారుణం.. ప్రతి ఏటా లక్ష మందికి విద్యా రుణం.. మూడు శాతం వడ్డీతో విద్యారుణం. బడ్జెట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెగ్గమ్ శ్రీనివాసరావు మాట్లాడుతు కొత్తగా 3 కోట్ల పీఎం అవస్ యోజన ఇళ్ల నిర్మాణం,బడ్జెట్ ముద్ర రుణాల పరిమితి 20 లక్షలకు పెంపు,బడ్జెట్ పేదలు,మహిళలు,రైతులు,యువత లక్ష్యంగా ప్రత్యేక పథకాలు ఈ బడ్జెట్ ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ముచ్చ జిల్లా అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దండు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అలసత్వం వీడాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 24)

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృది, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ఆయా వర్గాలకు అందించడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం ఆమె ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ దాని అనుబంధ విభాగాలు, ఉద్యానవన, మార్కెటింగ్, ఏ.పి.విత్తనాభివృద్ధి సంస్థ, మార్క్ ఫెడ్, రవాణా, ఆర్.టి.సి, టూరిజం, చేనేత - జౌళీ శాఖ, భూగర్భ జలవనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో వేరువేరుగా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల స్థితిగతులు, జిల్లాలో ఆయా వర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆయా పథకాల ప్రయోజనాన్ని లబ్ధిదారులకు అందజేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు. జిల్లాలోని పరిస్థితుల దృష్ట్యా ఆయా వర్గాల వారు అధికంగా ఉన్న చోట ప్రత్యేక దృష్టి పెట్టి పథకాల ప్రయోజనం వారికి అందేలా చూడాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశాలలో ఐ.సి.డి.ఎస్.పి.డి. మాధురి, డి.సి.పి.ఓ. దినేష్ కుమార్, జిల్లా పశు సంవర్థక అధికారి బేబీరాణి, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఉపేంద్ర, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఏ.పి. సీడ్స్ జిల్లా మేనేజర్ బుచ్చమ్మ, డి.టి.సి. సుశీల, ఆర్.టి.సి. ఆర్.ఎం. సుధాకర్, జిల్లా పర్యాటక అధికారి బెన్హర్, చేనేత జౌళీ శాఖ సహాయ సంచాలకులు బి.ఉదయ్ కుమార్ భూగర్భ జలవనరుల శాఖవ అధికారి పి. విద్యాసాగర్, డి.ఐ.పి.ఆర్.ఓ. కె.గ్రేస్ లినోర, డిపిఆర్‌ఓ ఏ రమేష్, డివిజనల్ పిఆర్‌ఓ డి దుర్గాప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల తనిఖీ**
**పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి**
**నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి**





(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, జులై 24)

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు మరియు జీడీ ఎంట్రీ తదితర రికార్డులను తనిఖీ చేశారు.





పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బందికి పలు గ్రామాలను కేటాయించాలని, సిబ్బంది తరచు గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట నాగులుప్పలపాడు ఎస్ఐ బి బ్రహ్మనాయుడు , సిబ్బంది ఉన్నారు.

## బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ చంద్రముని



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 24)

వరదయ్యపాలెంలోని సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సూళ్లూరుపేట ఆర్డిఓ చంద్రముని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గదుల పరిశుభ్రత, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు,భోజన సౌకర్యం తదితర విషయాల పట్ల, వార్డెన్ రాజారాంను విద్యార్థుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ వెంట ఆర్ఐ వేణుగోపాల్,విఆర్ఓలు నాగేంద్ర,చలపతి తదితరులు పాల్గొన్నారు. కిటికీలు,తలుపులు గురించి విద్యార్థులు తెలుపగా, వసతి గృహానికి ప్రహరీ గోడ ఉంటే బాగుంటుందని వార్డెన్ రాజారాం, ఆర్డిఓ చంద్రమునిని కోరారు. దీని పై స్పందించిన ఆర్డీఓ వసతి గృహము స్థలాన్ని సర్వే చేయించి నివేదికను వీలైనంత త్వరగా అందజేయాలని విఆర్ఓ నాగేంద్రకు ఆదేశాలు జారీ చేశారు.

## నెల్లూరులో ప్రారంభమైన వన మహోత్సవం

**ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం**
**మొక్కల పెంపకం పట్ల విద్యార్థుల ఆసక్తి**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 24)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. నెల్లూరు రంగనాయకుల పేటలోని పిఎంఆర్ మున్సిపల్ హైస్కూల్ నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, తొలి రోజు నవాబు పేటలోని ఎంసిహెచ్ఎస్ ప్రత్తి వారి పాఠశాల, పప్పుల వీధిలోని వై.వి.ఎం.సి.హచ్. స్కూల్ (సత్రం బడి)లోనూ మొక్కలను నాటారు. అనంతరం ఆసక్తి గల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు.వారధి ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి సంరక్షణ సహకారం అందిస్తుండగా, శుభమస్తు షాపింగ్ మాల్, పెరుమాళ్ సిల్క్స్ సహకారాన్ని అందిస్తున్నారు. లాయర్ పత్రిక, యాక్ట్ ఛానల్, రెడ్ ఎఫ్ఎంలు మీడియా పార్ట్‌నర్‌లుగా వ్యవహరిస్తున్నాయి. సామాజిక వనవిభాగం, నెల్లూరు డివిజన్ సహకారంతో వందలాది మొక్కలను రానున్న నెల రోజుల్లో నెల్లూరులోని అన్న పాఠశాలల్లో నాటుతున్నట్లు భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడం పట్ల ఆసక్తి చూపుతున్నారని, అవకాశం ఉన్న ఇంటిలోనూ పెంచేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మొక్కలు నాటటమే కాకుండా ప్రతి తరగతికి ఒక మొక్క సంరక్షణ బాధ్యతలు అప్పగించటంతో పాటు, మొక్క ఓ స్థాయి వరకూ పెరిగే దాకా వారధి ఫౌండేషన్ పర్యవేక్షిస్తుందని సంస్థ చైర్మన్ శ్రీరంగనాథ్, కార్యదర్శి ఆర్కాట్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నాడు మూడు పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు ఆసక్తిగా పాల్గొన్నారు.

## కోడి పందాలపై దాడి

**11 మంది అరెస్టు**
**రూ.14,750 నగదు, రెండు కోళ్ళు స్వాధీనం**



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 24)

మండలంలోని జువ్విగుంట గ్రామ పొలాల్లో కోడిపందాలు ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో ఎస్ఐ శివ బసవరాజు బుధవారం మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో 11 మంది కోడి పందాల రాయుళ్ళను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.14,750 నగదు, రెండు కోళ్ళను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాటి హామీ నేటి మంత్రిగా నెరవేర్చేనా?

**లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు బింగినపల్లి రైతాంగం ఎదురుచూపు**
**ఆయకట్టు పరిధిలో రెండు వేల ఎకరాలకు పైగానే సాగుభూములు**
**పుష్కలంగా నీరందించాలని కోరుతున్న రైతాంగం**
**ఈ కల నెరవేరితే సాగు భూములు సస్యశ్యామలమే**



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 24)

సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామ వ్యవసాయ రైతుల కల కలగానే మిగిలిపోతుంది. బింగినపల్లి వ్యవసాయ సాగునీటి చెరువుకి ఆంబోతు కాలువ ద్వారా వర్షపు నీరు వస్తుంటాయి. వర్షం కురిస్తే కానీ ఈ కాలువ ద్వారా బింగినపల్లి పంటచెరువుకి నీరు వస్తాయి. లేదంటే కనీసం చుక్క నీరు కూడా వచ్చే అవకాశం లేదు. ఈ చెరువుకి పై ఎత్తున ఉన్న తదితర చెరువులకి నీరు పుష్కలంగా అందుతాయి. చివరి చెరువు కావడంతో పై చెరువుల రైతులు ఈ చెరువుకు నీరు సక్రమంగా రానివ్వకుండా ఏటి కాలువకి అడ్డుకట్ట వేసి ఆ వ్యవసాయ సాగునీరు వారి వారి పంటచెరువులకు నింపుకుంటున్నారు. ఇలా బింగినపల్లి అన్నదాతలకు సాగునీరందక నానా అగచాట్లు పడుతున్నారు.

**నాడు ఎమ్మెల్యేగా హామీ..**

2019 శాసనసభ ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బింగినపల్లి వ్యవసాయ రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని నాడు రైతులకు హామీ ఇచ్చారు. అయితే 2019 ఎన్నికల్లో కొండపి నియోజకవర్గం తరఫున తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి విజయం సాధించాడు. కానీ వైసీపీ అధికారంలోకి అప్పుడు రావటంతో ఎమ్మెల్యే స్వామి రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేకపోయారు.

**నేడు మంత్రిగా నెరవేర్చేనా?**


అయితే ఇప్పుడు అవకాశం, అదృష్టం కలిసి వచ్చింది. స్వామి ఈ నియోజకవర్గ నుంచి మూడుసార్లు ముచ్చటగా ఎమ్మెల్యేగా గెలిచి విజయం సాధించాడు. తెలుగుదేశం పార్టీ అధినేత ఎట్టకేలకు మంత్రివర్గ స్థానంలో చోటు కల్పించింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా మంత్రి పదవిని కేటాయించారు. 2019 శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బింగినపల్లి వ్యవసాయ రైతులకు సంబంధించిన అప్పటి హామీని మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి నెరవేరుస్తారా లేదా అని ప్రశ్నగా మిగిలింది. కూటమి పార్టీ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యేగా స్వామి ముచ్చటగా మూడో సారి గెలిచి మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడం కలిసొచ్చే అంశం అయితే ఆ పార్టీ అన్ని విధాలుగా ఆయనకు అండదండలుగా ఉన్నందు వల్ల బింగినపల్లి రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. బింగినపల్లి వ్యవసాయ రైతులకు లిఫ్టిక్ ఇరిగేషన్ లిఫ్టిక్ ఇరిగేషన్ మన్నేటిలో నూతనంగా ఏర్పాటు చేసి బింగినపల్లి వ్యవసాయ రైతులకు సంబంధించిన సాగునీరు పంట పొలాలకు విద్యుత్ మోటార్ల ద్వారా ఆ నీటిని ఆంబోతు కాలువ ద్వారా బింగినపల్లి పంటచెరువుకి నీరు సరఫరా చేసే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు మేలు కల్పించే విధానంపై ఆయన దృష్టి సారించాలని బింగినపల్లి వ్యవసాయ రైతులు కోరుతున్నారు.

**పులి వీర ప్రసాద్ దృష్టికి విషయం**

ఈ విషయాన్ని గ్రామ వ్యవసాయ రైతులు టీడీపీ సీనియర్ నాయకుడు కొండపి వ్యవసాయ శాఖ మాజీ వైస్ చైర్మన్ పులి వీర ప్రసాద్ యాదవ్‌ను గ్రామ రైతులు కలిసి పై విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి రైతులకు సంబంధించిన లిఫ్టిక్ ఇరిగేషన్ విషయంపై చర్చించి వ్యవసాయ భూములకు సాగునీరు అందించే విధంగా మీ వంతు కృషి చేయాల్సిన బాధ్యత మీపై ఆధారపడి ఉందని పులి వీరప్రసాద్ యాదవ్ దృష్టికి బింగినపల్లి రైతులు కోరారు. మా గ్రామ వ్యవసాయ రైతులను ఆదుకోవాలని దశాబ్దాలుగా ఈ కల ఏ ప్రభుత్వం చేయలేదని, ఇప్పుడు మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ఈ సమస్యను నెరవేర్చి శాశ్వతంగా బింగినపల్లి వ్యవసాయ రైతులకు నూతనంగా లిఫ్టిక్ ఇరిగేషన్ మన్నేటిలో ఏర్పాటు చేసి రైతులకు సాగునీటి వ్యవసాయ భూములకు సంబంధించిన సాగునీరు సహకరించే విధముగా పూర్తిగా మంత్రి స్వామి దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను శాశ్వతముగా పరిష్కరించేందుకు మీ వంతు సాయ శక్తుల కృషి చేయాలని రైతులు కోరుతున్నారు. ఏది ఏమైనా మంత్రి డాక్టర్ డోలా వెంటనే స్పందించి బింగినపల్లి వ్యవసాయ రైతులకు శాశ్వతంగా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ రైతులకు అండగా ఉంటారని రైతులు ఆశిస్తున్నారు.

# భారత్ రైస్ పేరిట బియ్యం విక్రయాలు వాస్తవమేనా?

**లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 24)

లోక్‌సభలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారత్ రైస్ అనే అంశంపై కేంద్రప్రభుత్వాన్ని పలు ప్రశ్నలు వేశారు. భారత్ ఆటా, భారత్ పప్పు మొదలైన వాటి తరహాలోనే కేంద్ర ప్రభుత్వం భారత్ రైస్ విక్రయించడం ప్రారంభించిన మాట వాస్తవమేనా,? ఒకవేళ ప్రారంభిస్తే.. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వివరాలు తెలియజేయాలని కోరారు. అలాగే భారత్ రైస్‌ను నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా విక్రయించేందుకు చర్యలు చేపట్టారా? భారత్ రైస్‌ను పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా అన్న వివరాలపై ప్రశ్నలు వేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం , పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియా లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఆహార ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ ధోరణులను తనిఖీ చేయడానికి, సబ్సిడీ ధరలకు మార్కెట్‌లో సరఫరాలను పెంచడం కోసం 6 ఫిబ్రవరి, 2024న భారత్ రైస్ పేరిట రిటైల్ విక్రయాలు ప్రారంభించామన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , కేంద్రీయ భండార్ ద్వారా కేజీ రూ.29 మించకుండా ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా భారత్ రైస్ విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఈ సంస్థలు తమ రిటైల్ అవుట్‌లెట్‌లు, మొబైల్ వ్యాన్‌లతో పాటు రిటైల్ నెట్‌వర్క్‌లు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫాం సంస్థలతో టైఅప్ అయి భారత్ రైస్‌ను విక్రయిస్తాయని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేయాలి

**పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటుంది**
**మాజీ రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 24)

మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల తరఫున అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం నాయకులు పనిచేయాలని కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి నివాసానికి వచ్చిన ఆయన స్థానిక నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మండలంలో పార్టీ పరిస్థితి ప్రజా సమస్యలపై స్థానిక నాయకులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి బాసటగా నడవాలి అని అన్నారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు టిడిపి దురాగతాలను, అరాచకాలను, యావత్ దేశానికి తెలిసేలా ఢిల్లీలో ధర్నా చేసి కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల మండలంలో ప్రమాదాల గురైన, అనారోగ్యం చోటు చేసుకున్న వారి ఆరోగ్య పరిస్థితులపై చర్చించారు. ప్రభుత్వ పథకాలు అర్హత ఉండి ఎవరికైనా పథకాలు రాకుండా ఉంటే వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు వైఎస్ఆర్సిపి ప్రతి నాయకుడు కార్యకర్త అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లు రామిరెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ సెంట్రింగ్ చాంద్ బాషా, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సత్యం రెడ్డి జొన్నలగడ్డ గోవిందయ్య, మునగల రమణారెడ్డి, రంగారెడ్డి, దొందు నారాయణ, తుపాకుల అంజి , వెంకట్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన కనిగిరి ఇన్చార్జి దద్దాల

**కనిగిరి నియోజకవర్గ కార్యకర్తలకు అండగా ఉండు దద్దాల నారాయణకు తెలిపిన వైసీపీ అధినేత జగన్**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 24)

కనిగిరి నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అందరికీ ధైర్యాన్ని ఇవ్వాలని కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన ధర్నా కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తో కనిగిరి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ కనిగిరిలో కార్యకర్తలకు భరోసాగా ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో పార్టీని సంస్థాగతంగా తీర్చి దిద్దుకుంటూ అన్ని కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలన్నారు. 2029లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని అంతవరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలవాలని వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గంలోని కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com